విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143



TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక



తెలంగాణ వాణి
20వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ వాణి కుటుంబ సభ్యులకు 20వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ వాణి పాత్రికేయ కుటుంబ సభ్యులు, పాఠకులు, ప్రకటనకర్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు శుభాకాంక్షలు



ఎడిటర్
జేరిపోతుల సంపత్
9912758107



సంపుటి: 16 | సంచిక : 85 | మంగళవారం 21. 7. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## సర్ పేరుతో ఓట్లను తొలగిస్తున్నారు

- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో)కి ఫిర్యాదు
- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 'సర్'పై ప్రత్యేక దృష్టి సారించాలి
- పాతబస్తీలో సర్ నిర్వహణకు సీనియర్లకు బాధ్యత అప్పగించాలి
- క్షేత్రస్థాయిలో సిబ్బంది కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు
- భాజపా సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారు
- కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కై అనర్హులను చేరుస్తున్నారు
- ఉత్తర భారతదేశం నుంచి వలస వచ్చినవారికి ఓటు హక్కు లేకుండా చేస్తున్నారు



## పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో త్రిపుర డీజీపీ ఆత్మహత్య..!

- అగర్తలా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని ఆఫీస్ బాత్రూంలో అపస్మాకర స్థితిలో డీజీపీ
- అనురాగ్ ధన్‌ఖడ్ 1994 బ్యాచ్‌కు చెందిన త్రిపుర క్యాడెర్ ఐపీఎస్.
- కార్యాలయానికి వెళ్లిన ముఖ్యమంత్రి మాణిక్ సాహా
- పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే ఎలా మృతిచెందారన్నదానిపై స్పష్టత





ఖమ్మం బ్యూరో, జూలై 20 (తెలంగాణ వాణి): వ్యవసాయాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేసి విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే రైతుల ఆదాయం పెరుగుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అంజనాపురంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో గోద్రెజ్ సంస్థ ఏర్పాటు చేసిన సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని సోమవారం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు.

# వ్యవసాయానికి పరిశ్రమల తోడ్పాటే రైతుల ఆదాయానికి బలం

- తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఖమ్మంలో గోద్రెజ్ సమీకృత ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- రాష్ట్రంలో 10 లక్షల ఎకరాలకు ఆయిల్ పామ్ సాగు విస్తరణే లక్ష్యం
- ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఇంటిగ్రేటెడ్ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీన ప్రారంభం

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఖమ్మం జిల్లాలో మరిన్ని అగ్రో ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహిస్తామని, కొణిజెర్లను పారిశ్రామిక మండలంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు అధిక ఆదాయాన్ని అందించే పంట అని, రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు నాలుగేళ్లలో రూ.52 వేల వరకు ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. దేశంలో వంటనూనెల అవసరాలను తీర్చేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అవసరమని పేర్కొన్న ఆయన, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్న సీడ్ గార్డెన్‌తో దేశానికే నాణ్యమైన ఆయిల్ పామ్ విత్తనాల కేంద్రంగా ఈ ప్రాంతం ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి 10 వేల ఎకరాలకు ఒక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో త్వరలో మరో ఆరు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు ప్రారంభిస్తామని తెలిపారు. రైతులకు నాణ్యమైన మొక్కలు, శిక్షణ, సాంకేతిక సేవలు ఒకే కేంద్రంలో అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్మన్ నాదిర్ బి. గోద్రెజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలోనే తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్‌ను ఖమ్మంలో ఏర్పాటు చేశామని తెలిపారు

## సంతోషాన్ని వెతుక్కుంటున్నాను

- దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ
- "ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా ప్రజలు నన్ను గుర్తిస్తారు.
- ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు ప్రతి వినతిని నా సమస్యగా భావించి పరిష్కారం
- ప్రజా ప్రభుత్వంలో ప్రతి వ్యక్తికి న్యాయం జరుగుతుంది"

ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిర్వహించిన "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. నేరుగా ఫోన్ కాల్‌లో మంత్రి కొండా సురేఖ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంతో పాటు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కాల్స్‌లో రెవెన్యూ, భూ సమస్యలు, తాగునీరు, రహదారులు, టాయిలెట్లు, డ్రైనేజీ, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు, ఇందిరమ్మ ఇండ్లు, శ్మశానవాటికల ఏర్పాటు, మౌలిక సదుపాయలు, పెన్షన్లు తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.



## అన్ని వర్గాలనూ కాంగ్రెస్ మోసం చేసింది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేశారా?
- రాష్ట్రంలోని అన్నివర్గాలనూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం
- బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిక
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోచారంతోపాటు కాంగ్రెస్‌ను ఓడించాలి
- "కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయి..
- రైతులకు యూరియా అందించలేకపోతున్నారు.



## 'ప్రపంచం కోసం భారత్ నుంచే పనిచేస్తాం'.



- భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ
- పార్లమెంటు వర్షాకాల సమావేశాల వేళ ప్రసంగం
- అంతరిక్ష రంగ స్టార్టప్ స్కైరూట్ 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతంపై హర్షం
- 28 ఏళ్ల సగటు వయసున్న ఆవిష్కర్తలదే ఈ ఘనత
- "ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి.
- రతీయ పౌరుడు (శుభాంశు శుక్లా) అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు.
- ఇప్పుడు ఒక భారతీయ స్టార్టప్ (స్కైరూట్) అద్భుతమైన ఘనత



## అయోధ్య విరాళాల కేసును రాజకీయం చేయొద్దు

- ఈ కేసును రాజకీయం చేయొద్దని పిటిషనర్లకు హితవు పలికింది.
- ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ,
- యూపీ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు
- కేసు విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారా?
- డీజీపీతో చర్చించి సిట్ ఏర్పాటు చేయొచ్చో లేదో నిర్ణయం తీసుకోవాలి

## మూడు డిమాండ్లు నెరవేర్చాల్సిందే..

- నిరసనలకు నాయకత్వం వహించిన వారితో కేంద్ర మంత్రి జేపీ నడ్డా
- పార్టీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ కేంద్రం మంత్రికి వినతి
- నీట్ లీక్ వల్ల ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి
- లేదంటే మళ్లీ నిరసనలు చేపడతామన్నారు.
- కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని నడ్డా హామీ
- సీజేపీ ప్రతినిధులతో చర్చలు జరిపినట్లు కేంద్ర మంత్రి ఎక్స్‌లో పోస్టు



## తెలంగాణలో ఎక్కువగా ఎల్‌నినో ప్రభావం

- రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- వరి వేస్తే ఇబ్బందులు ఎదురవుతాయి
- ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలి
- ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీళ్లు
- వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి
- తక్కువ నీరు అవసరమయ్యే పంటలు వేసుకోవాలి

## మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు



- మహిళలకు ఉచిత ప్రయాణం యధాతథం
- 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

## ఇంటర్ విద్యార్థులకు ఉపశమనం

ఐదు నిముషాల ఆలస్యానికి బోర్డు ఆమోదం

2



## 66వ డివిజన్‌లో ఓటర్ రిసీవింగ్, మ్యాపింగ్ కార్యక్రమం




**హసన్ పర్తి జూలై 20(తెలంగాణ వాణి ప్రతినిధి)**
సర్ ప్రక్రియలో భాగంగా హసన్‌పర్తి 66వ డివిజన్‌లో సోమవారం ఓటర్ రిసీవింగ్, మ్యాపింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ, అవసరమైన దరఖాస్తులను స్వీకరించి, ఓటర్ల వివరాల మ్యాపింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా పారదర్శకంగా,తప్పులు లేకుండా రూపొందేందుకు ప్రతి ఓటరుసహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూసుకోవాలని, వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియ జేయాలని సూచించారు. ప్రజలు సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని ఎన్నికల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో66 డివిజన్ మాజీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి,పుల్ల రవీందర్, ఆరెల్లి వెంకటస్వామి, జన్ను రవీందర్, తాళ్ల మధు, గరిగే రాజు తదితరులు పాల్గొన్నారు.

## లంచాలు డిమాండ్ చేస్తే సహించం: సర్పంచుల సంఘం అధ్యక్షుడు కుమార్ నాయక్



**బాలానగర్, జూలై 20 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లుల మంజూరులో కొందరు అధికారులు లంచాలు డిమాండ్ చేస్తున్నారని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కుమార్ నాయక్ ఆరోపించారు. లంచాలు అడిగే అధికారులను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలోనే బాలానగర్ మండలానికి 512 ఇందిరమ్మ ఇళ్లు, ఐదు గ్రామపంచాయతీల అభివృద్ధికి రూ.30 కోట్లు మంజూరు చేసి గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేయని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని పేర్కొన్నారు. సమావేశంలో సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు ముగించుకొని నేటికీ 16 రోజులు



**హుజూర్ నగర్ జులై 20 తెలంగాణ వాణి**
పడగరాయి గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం నందు బ్రహ్మోత్సవాలు ముగించుకొని నేటికీ 16 రోజులు .ఈ సందర్భంగా ఆలయ కమిటీవారు ప్రత్యేక పూజలు 16 రోజుల పండుగను ఏర్పాటు చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అన్నదానం దాత. గోకుల వేదమూర్తి కస్తూరి దంపతులు .ఖమ్మం వాస్తవ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారు బ్రహ్మోత్సవాలు ముగించుకుని 16 రోజులు కావస్తున్న సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం గొప్ప భాగ్యంగా భావిస్తున్నాను అని వారికి తెలియజేశారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా ఎంతో ఘనంగా బ్రహ్మోత్సవాలు జరిగాయి భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా ఆలయ అభివృద్ధిని ప్రతి ఒక్కరు తమ వంతు ఆర్థిక సాయం అందించాలని వారు తెలియజేశాను ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య వీరవల్లి గురునాథం శంకరమ్మ కోటేశ్వరరావు అమరోజ్ నాగరాజ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే అంతిమ లక్ష్యం

- కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, జూలై 20 (తెలంగాణ వాణి)**
కోరుట్ల పట్టణాన్ని అన్ని రంగాల్లో నూ అభివృద్ధి చేయడమే అంతిమ లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నామని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధ ర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నా రు.కోరుట్ల పట్టణ 9వ వార్డులో రూ.3లక్షల 50 వేల నిధులతో నిర్మించను న్న మురికి కాల్వ నిర్మాణా నికి సోమవారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథు లుగా కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు,స్థానిక వార్డు కౌన్సిలర్ ఎడ్ల జలజ రమేష్ లతో కలిసి భూమి పూజ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృ ద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. పట్టణంలోనే ప్రతి వార్డులో సిసి రోడ్లతో పాటు, డ్రైనేజీల నిర్మాణానికి నిధు లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.పేద, మధ్య తరగతి ప్రజల అభి వృద్ధి సంక్షేమం కోసం కాంగ్రె స్ ప్రజా ప్రభుత్వం అహర్ని శలు కృషి చేస్తుందని వెల్ల డించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్య క్షులు తిరుమల గంగాధర్, వార్డు ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర కార్మికుల అండ

**--మంత్రి పొన్నం రూ. 90.85 లక్షల చెక్కు అందజేత**



**నర్సంపేట జూలై 20 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కోసం, ఆర్టీసీ సంరక్షణ కోసం ఏప్రిల్ మాసంలో జరిగిన సమ్మె కాలంలో తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మ బలిదానం చేసుకున్న నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ఆర్టీసీ కార్మికులు తమ జీవితంలో 300 రూపాయల చొప్పున పోగుచేసిన 90 లక్షల 85 వేల 500 రూపాయల చెక్కును శంకర్ గౌడ్ భార్య హేమలతకు హైదరాబాద్ లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి సోమవారం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ... ఆర్టీసీ ఉద్యోగుల గురించి ఆత్మార్పణ చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి జరిగిన నష్టాన్ని పూర్తిగా పూడ్చలేము కానీ సాటి ఉద్యోగులు మరణిస్తే వారికి కొంత మేరకు ఉపశమ శమనం జరుగుతుందని సాటి ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి అనాథ కాదని కొంతమేరకు ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ఆర్ టి సి ఉద్యోగులందరూ వేతనం కట్ చేసి వారి కుటుంబానికి ఇవ్వడం మాకు చాలా సంతోషమ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులతో పాటు, రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగులు, నాయకులు నర్సంపేట డిపో మేనేజర్ సరస్వతి, ఏడీసీ చంద మొగిళి, తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) రాష్ట్ర అధ్యక్షులు డీవీకే. రావు, హైదరాబాద్ సిటీ రీజినల్ సెక్రటరీ బుల్లెట్ పాండు, రాష్ట్ర కార్యదర్శి నరేందర్, నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ సోమ మాధవ్, ఉపాధ్యక్షులు బూర ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హార్టికల్చర్‌కు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలి

- నీటి వనరులను పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత
- తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**ఎల్ నినో నిపుణుల కమిటీ అధ్యక్షుడు**




**వనపర్తి : జూలై 20, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టరేట్ ఐడిఓసి కార్యాలయం నందు ఎల్నినో పరిస్థితులు,ఋతు సంబంధ పరిస్థితులు ఉ ఇతర అభివృద్ధి కార్యకలాపాలు సమీక్షా సమావేశంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి ఉ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర రాజనర్సింహ ,ఎల్ నినో నిపుణుల కమిటీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొనడం జరిగింది.చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున ప్రజలు , రైతులు అగ్రికల్చర్ కన్నా హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టి, వ్యవసాయ అధికారులుతక్కువ నీటితో పండే పంటలను పండించేందుకు రైతులను ప్రోత్సహించాలి అని అన్నారు.వర్షపాతం తక్కువ ఉండటం వల్ల ప్రాజెక్టులలో నీళ్లు లేనందున సాగునీరు అందించే అవకాశం లేదు కావున వీలైనంతగా వరిని తగ్గించాలి అని రైతులకు అవగాహన కలిగించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.ఎల్ నినో కారణంగా వ్యవసాయ పనులు లేక గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేక చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున పనులు చేపట్టాలని, అవసరమైతే సాధారణ పరిస్థితుల కంటే ఎక్కువ రోజులు ఉపాధి కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను కోరారు.నీటి వనరులను పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చెరువులు, కుంటలు, కాలువలను సంరక్షించి వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలి అని, రైతులకు ప్రభుత్వం అందించే సలహాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని పంటలు పండించాలి,పశువులకు తాగునీరు, మేత కొరత రాకుండా మేత విత్తనాలను రైతులకు అందించే ఏర్పాట్లు చేయాలి,గ్రామస్థాయిలో నీటి నిర్వహణపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టి,ప్రతి గ్రామంలో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడిన వాళ్ళం అవుతామని ప్రతి ఒక్కరి చేత మొక్కలు నాటించాలి అని,రైతులు పంటలు వేసి పంట బీమా పథకాలలో నమోదు చేసుకోవడం చాలా మంచిది అని తెలిపారు.శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలను పాటించడం వల్ల పంట నష్టాలను తగ్గించుకోవచ్చు అని.ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలి అని అన్నారు.అన్ని శాఖల అధికారులతో ఎల్ నినో ప్రభావం , తగు జాగ్రత్తల గురించి ఆదేశించారు.ప్రకృతిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించవచ్చు, ఎల్ నినో ప్రభావాన్ని ధైర్యంగా, సమిష్టి కృషితో ఎదుర్కొని రాష్ట్ర అభివృద్ధిని కొనసాగిద్దాం అని అన్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు,అన్ని శాఖల జిల్లా అధికారులు సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## సమగ్ర ఓటర్ సవరణ - సర్ ప్రక్రియను 100శాతం విజయవంతం చేయాలి

- ఆగస్ట్ 3 లోపు పూర్తి చేసిన కార్యకర్తలకు రాహుల్ గాంధీతో ఫోటో అవకాశం
- పిసిసి ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ రెడ్డి



**కరీంనగర్, జులై 20 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న సమగ్ర ఓటర్ సవరణ-సర్ ప్రక్రియను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సైనికులు కృషి చేయాలని కరీంనగర్ అసెం బ్లీ ఇంచార్జ్,పీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.కరీంనగర్ డిసిసి కార్యాల యంలో సోమవారం కార్పొ రేషన్ అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్ ఆధ్వర్యం లో కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేటర్లు ఎస్ ఐ ఆర్ సూపర్వైజర్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలతో ూ×= సమగ్ర ఓటర్ సవరణ పై ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతి థిగా హాజరైన చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సర్వేలో కరీంనగర్ అసెంబ్లీ నియోజ కవర్గంలో సర్ పనితీరుపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారని,దీంతో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొందని తెలిపారు. జూలై 31 నాటికి నియోజక వర్గంలో 90% సర్ ప్రక్రియ పూర్తి అయ్యేలా కార్యకర్తలు శ్రమించాలని ఆదేశించారు.ఆగస్ట్ 3 లోపు సర్ ప్రక్రియ ను 100% శాతం పూర్తి చేసిన కార్యకర్తలకు రాహుల్ గాంధీతో ఫోటో తీసుకునే అవకాశం కల్పిస్తా మని ప్రకటించారు. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లా డుతూ బి ఎల్ ఓ ల సమన్వయంతో ప్రతి ఓటర్‌కు సర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. బి ఎల్ ఎ -2 లు ప్రతి ఇంటి ని సందర్శించి ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా చూడాలని అన్నారు.బూతు స్థాయిలో బి ఎల్ ఎ -2 లు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి,ఎన్యుమరే షన్ ఫామ్ నింపడంలో ఓటర్లకు సహాయ సహకారా లు అందించాలని కోరారు. కార్యకర్తలకు ఎలాంటి సందేహాలు ఉన్నా తనను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్ ఐ ఆర్ రిటర్నింగ్ ఆఫీసర్ మడుపు మోహన్,మార్కె ట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య,కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు గంట కళ్యాణి శ్రీనివాస్,మల్లికార్జున రాజేందర్,ఆకుల నందిని ఉదయ్,కళ్ళపల్లి బాల రాజు,గుమ్మడి రాజకుమార్, ఇక్రమ్ సికిందర్,నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు అహ్మద్ అలీ,ప్రధాన కార్యదర్శి కంకణాల అనిల్ కుమార్ తో పాటు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు,అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కే.రామ్ రెడ్డి,పంజాల స్వామి గౌడ్,ఎస్ ఐ ఆర్ సూపర్వైజర్లు,కార్పొరేషన్, మండల స్థాయి నాయకు లు,కార్యకర్తలు పాల్గొ న్నారు

## ఊరూరా ఇంకుడు గుంతలు, ఊట కుంటలు నిర్మించాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

**ఉద్యమంలా 'తెలంగాణ జలసిరి' కార్యక్రమం చేపట్టాలి**



**కరీంనగర్,జూలై 20 (తెలంగాణ వాణి)**
ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభా వ పరిస్థితులను సమర్థవం తంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని ఉద్యమంలా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు పిలుపునిచ్చారు.వీబీజీ రామ్-జీ పథకం కింద గ్రామాల్లో ఇంకుడుగుంత లు,ఊట కుంటలు,పంట కుంటలు,బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజా వాణి సమావేశ మందిరంలో పంచాయతీరాజ్,గ్రామీణా భివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ జలసిరి పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించా రు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి,అశ్విని తానాజీ వాకడే,డీపీఓ జగదీశ్వర్, డీఆర్డీఓ గీతతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియో గించాలని కోరారు.రానున్న రోజుల్లో నీటి కొరతను ఎదుర్కొనేందుకు ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పరిరక్షించాలని అన్నారు. వీబీజీ రామ్-జీ పథకం కింద ప్రభుత్వం ఇంకుడు గుంత లు,పంట కుంటలు,ఊట కుంటలు,బోరు బావుల రీఛార్జ్ వంటి నీటి సంరక్షణ పనులు చేపడుతోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని సూచించారు.గ్రామ స్థాయిలో విస్తృత అవగా హన కార్యక్రమాలు నిర్వ హించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ,సహజ వనరుల అభివృద్ధి,పర్యావరణ పరిరక్షణ,స్థిరమైన గ్రామా భివృద్ధి లక్ష్యంగా వీబీజీ రామ్-జీ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయం తో అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్,వ్యవసా య,ఉద్యానవన,భూగర్భ జలాలు,గనులు-భూగర్భ శాస్త్రం,మత్స్య,ప్రణాళిక, విద్యుత్ శాఖలతో పాటు స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణం) అధికారులు పరస్పర సహకారంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికా రులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ జాప్యంపై గళమెత్తిన జర్నలిస్టులు

- చలో కలెక్టరేట్' విజయవంతం చేయండి
- టీయూడబ్ల్యూజే హెచ్-143 పిలుపు
- ఇల్లంతకుంటలో సభ్యత్వ నమోదు.
- జిల్లా వ్యాప్తంగా ఐక్యతకు నాంది
- జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా



**ఇల్లంతకుంట:జులై 20 (తెలంగాణ వాణి)**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్- 143) ఉద్యమ కార్యాచర ణను మరింత వేగవంతం చేసింది.జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడంలో జరుగుతున్న జాప్యంపై నిరసన వ్యక్తం చేస్తూ ఈ నెల 21వ తేదీ మంగళవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహిం చే "చలో కలెక్టరేట్" కార్యక్ర మాన్ని విజయవంతం చే యాలని జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పిలుపుని చ్చారు.ఈ మేరకు సోమ వారం ఇల్లంతకుంట మండ ల ప్రెస్ క్లబ్‌లో టీయూడ బ్ల్యూజే హెచ్-143 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వ హించారు.మండల అధ్యక్షు డు రాజు అధ్యక్షతన జరి గిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పాల్గొని సభ్యత్వాలను నమోదు చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ,జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుం దని అన్నారు.ముఖ్యంగా అక్రిడిటేషన్ కార్డుల జారీ ఆలస్యం కావడంతో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకె ళ్లేందుకు కలెక్టరేట్ ఎదుట నిరసన నిర్వహించి వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.జిల్లాలోని అన్ని మండలాలు,పట్టణాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్యతే బలమని, సంఘం చేపట్టే ఉద్యమా లకు ప్రతి పాత్రికేయుడు మద్దతు ఇవ్వాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో జిల్లా ఉపా ధ్యక్షుడు పరుశు రాం,జిల్లా క్రమశిక్షణ కమిటీ సభ్యుడు రసూల్,జిల్లా కమిటీ సభ్యు డు కమటాల విజయ్,వేము లవాడ ప్రధాన కార్యదర్శి అలీ,సీనియర్ పాత్రికేయు డు మోహన్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.టీయూడబ్ల్యూజే హెచ్-143 జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తూ ఒకవైపు సంఘా న్ని బలోపేతం చేస్తూనే, మరోవైపు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ఉద్యమా లకు శ్రీకారం చుట్టడం గమ నార్హం .ఇల్లంతకుంటలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం, వెంటనే చేపట్టనున్న "చలో కలెక్టరేట్" పిలుపు జిల్లాలో జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేసే చర్యగా భావించవచ్చు. అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కావాలని జర్నలిస్టుల నుంచి వస్తున్న డిమాండ్‌కు ఈ నిరసన కార్యక్రమం కీలక వేదికగా మారే అవకాశం ఉంది.

## టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లును అభినందించిన మంత్రి పొంగులేటి



**తల్లాడ, జూలై 20 (తెలంగాణ వాణి):**
టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నారపోగు వెంకటేశ్వర్లు నియమితులైన సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సోమవారం రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వెంకటేశ్వర్లును అభినందించి, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం వెంకటేశ్వర్లు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలీస్ స్టేషన్‌లోనే భార్యపై కత్తితో దాడి చేసిన భర్త

- తీవ్రంగా గాయపడిన మహిళ.. ఖమ్మం ఆసుపత్రికి తరలింపు
- కుటుంబ కలహాలే కారణమా?.. కేసు నమోదు చేసిన పోలీసులు

**ఏన్కూరు , జూలై 20 (తెలంగాణ వాణి)**



పోలీస్ స్టేషన్‌లోనే భార్యపై భర్త కత్తితో దాడి చేసిన ఘటన ఖమ్మం జిల్లా ఏన్కూరులో సోమవారం కలకలం రేపింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మహిళను ప్రాథమిక చికిత్స అనంతరం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏన్కూరు మండలం తిమ్మారావుపేట ఎర్రబోడు తండాకు చెందిన భూక్య రాంబాబు, భార్య రజిని మధ్య కొంతకాలంగా కుటుంబ కలహాలు కొనసాగుతున్నాయి. దీంతో రజిని తన సాతానిగూడెంలోని తన పుట్టింట్లో ఉంటోంది. డ్వాక్రా సంఘం రుణం చెల్లింపు విషయమై సోమవారం ఆమె ఏన్కూరుకు వచ్చింది. ఇదే సమయంలో అక్కడికి చేరుకున్న రాంబాబు ఆమెతో వాగ్వాదానికి దిగాడు. ఇదిలా ఉండగా, మరో ఫిర్యాదు విచారణ నిమిత్తం రజిని ఏన్కూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. ఆమె పోలీస్ స్టేషన్‌లో ఉన్న విషయం తెలుసుకున్న రాంబాబు అక్కడికి చేరుకుని వెంట తెచ్చుకున్న కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో రజినికి ఎడమ భుజం, ఎడమ చేతి మణికట్టు వద్ద తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు వెంటనే స్పందించి బాధితురాలిని ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. నిందితుడు రాంబాబుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. దాడికి దారితీసిన పరిస్థితులపై విచారణ కొనసాగుతోంది. పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

## పొలంలో కూలీలతో ముచ్చటించిన డిప్యూటీ సీఎం భట్టి

- సంక్షేమ పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో ఆరా
- బస్సు సౌకర్యం కల్పించాలని కూలీల విజ్ఞప్తి





**వైరా, జూలై 20 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఖమ్మం జిల్లా వైరా మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదివారం రైతు కూలీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. వైరా నుంచి గండగలపాడు--స్నానాల లక్ష్మీపురం వెళ్తుండగా మార్గమధ్యంలో కాన్వాయ్‌ను ఆపి రోడ్డు పక్కన పొలాల్లో పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లారు. కూలీలతో ఆప్యాయంగా మాట్లాడిన భట్టి విక్రమార్క.. ఉచిత విద్యుత్, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన మహిళా కూలీలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో తమ సొంతింటి కల నెరవేరిందని తెలిపారు. సందర్భంగా వైరా నుంచి ముసలిమడుగు వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని కూలీలు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని భట్టి హామీ ఇచ్చారు. డిప్యూటీసీఎం స్వయంగా పొలాల్లోకి వెళ్లి రైతు కూలీలతో మాట్లాడడం, వారి సమస్యలను తెలుసుకోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

**డిండి జులై 20( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలం గోనకొల్లు గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఉజ్జిని యాదమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయంగా10000/- పదివేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొల్లె శైలేష్, నూనె పర్వతాలు, సుంకరి బాలస్వామి, రాగం బ్రెజనీవ్,కాంపల్లి పీటర్సన్, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయానికి పరిశ్రమల తోడ్పాటే రైతుల ఆదాయానికి బలం : డిప్యూటీ సీఎం భట్టి

- ఖమ్మంలో గోద్రెజ్ సమీకృత ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- రాష్ట్రంలో 10 లక్షల ఎకరాలకు ఆయిల్ పామ్ సాగు విస్తరణే లక్ష్యం

**ఖమ్మం బ్యూరో, జూలై 20 (తెలంగాణ వాణి):**
వ్యవసాయాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేసి విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే రైతుల ఆదాయం పెరుగుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అంజనాపురంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో గోద్రెజ్ సంస్థ ఏర్పాటు చేసిన సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని సోమవారం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఖమ్మం జిల్లాలో మరిన్ని అగ్రో ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహిస్తామని, కొణిజెర్లను పారిశ్రామిక మండలంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు అధిక ఆదాయాన్ని అందించే పంట అని, రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు నాలుగేళ్లలో రూ.52 వేల వరకు ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. దేశంలో వంటనూనెల అవసరాలను తీర్చేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అవసరమని పేర్కొన్న ఆయన, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు



పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్న సీడ్ గార్డెన్‌తో దేశానికే నాణ్యమైన ఆయిల్ పామ్ విత్తనాల కేంద్రంగా ఈ ప్రాంతం ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి 10 వేల ఎకరాలకు ఒక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో త్వరలో మరో ఆరు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు ప్రారంభిస్తామని తెలిపారు. రైతులకు నాణ్యమైన మొక్కలు, శిక్షణ, సాంకేతిక సేవలు ఒకే కేంద్రంలో అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్మన్ నాదిర్ బి. గోద్రెజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలోనే తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్‌ను ఖమ్మంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ప్రాజెక్టు



ద్వారా 700 మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గోద్రెజ్ ఆగ్రోవెట్ ఎండీ సునీల్ కటారియా, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, సుడా చైర్‌పర్సన్ దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొళ్ల రంగారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, సర్పంచ్ లు, గోద్రెజ్ సంస్థ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయిల్ పామ్ రైతులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వాణి హై స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

**రోగరహిత జీవితం యోగ వల్లనే సాధ్యం పాఠశాల ప్రిన్సిపాల్**

**వనపర్తి : జూలై 20, ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాణి హై స్కూల్ లో ఆదివారం జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంను పాఠశాల విద్యార్థులకు అవగాహన కలిగించడానికి ముందు రోజే శనివారం రోజు యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్వైజర్ టి.జే.విశ్వేశ్వర్, ప్రిన్సిపల్ లతా గంగాధర్ , వైస్ ప్రిన్సిపల్ అంజ్ లీ,ఉపాధ్యాయులు శాంత,రాధ,చైతన్య, సంధ్య,రుచి, తెలుగు తిరుమలేష్,వెంకటేష్ గౌడ్, నసీమ్ బేగ్,రాజశేఖర్, శుభాశీష్,వ్యాయామ ఉపాధ్యాయులు నరేందర్ తదితర ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు యోగా గురించి అవగాహన కలిగిస్తూ యోగాసనాలు, ప్రాణయామ,ధ్యానం,సూర్య నమస్కారంలను కొన్నింటిని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులతోనూ చేయించి వారిని అనుసరిస్తూ విద్యార్థులు కూడా యోగాసనాలు చక్కగా చేశారనీ,ఈ సందర్భంగా





యోగా వల్ల కలిగే ప్రయోజనాలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. ఇప్పుడు 2026 థీమ్ “ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా” అనే థీమ్‌ను భారతదేశ ఆయుష్ మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రధాన కార్యక్రమం 2026 జూన్ 21న పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో జరగనుంది అని వారు తెలియజేశారు. యోగాసనాలు,ప్రాణయామ,ధ్యానం,సూర్య నమస్కారం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి అంటే రోజు యోగా చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా అనేక అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఆసనాలు, ప్రాణాయామంతో అలరించిన చిన్నారులు ప్రతీ ఒక్కరూ యోగాను దినచర్యగా మార్చుకోవాలని విద్యార్థులకు తెలియజేస్తూ, అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## దొంగిలించిన కారుతో బీభత్సం.. డివైడర్‌ను ఢీకొట్టి పరార్

**ప్రమాదానికి గురైన స్కార్పియో స్వాధీనం.. దర్యాప్తు ముమ్మరం**

**తెల్లాపూర్, జూలై 20 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో ఇండస్ క్రెస్ట్ సమీపంలో జరిగిన స్కార్పియో కారు ప్రమాదం కొత్త మలుపు తిరిగింది. ప్రమాదానికి గురైన స్కార్పియో కారు కొల్లూరు ప్రాంతానికి చెందిన వ్యక్తిదిగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం మేరకు, గుర్తుతెలియని వ్యక్తులు కారును దొంగిలించి అతివేగంగా వెళుతుండగా అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టారు. అనంతరం ప్రమాదానికి గురైన వాహనాన్ని అక్కడే వదిలేసి పరారైనట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాదానికి గురైన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాహనం దొంగతనం, ప్రమాదానికి గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ఘటనపై పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

## కుల సంఘాలు బలోపేతం కావాలి

- మట్టిలో మాణిక్యాలు కుమ్మరులు
- కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు సుగూరు

**రాముకు సన్మానం చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక**



**వనపర్తి : జూలై 20, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి జిల్లా శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సూగూరు రాముకు సోమవారం పాలిటెక్నిక్ కళాశాల ప్రాంతంలో వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా.సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ నూరుకు పైగా ఉన్న బీసీ సంఘాల నాయకులుచే ఎన్నిక కాబడ్డ అధ్యక్ష కార్యదర్శులు అందరూ బిసి నినాదంతో సంఘాలను బలోపేతం చేస్తూ రాబోయే కాలంలో బీసీ చైతన్యం కోసం పాటుపడాలని, అన్ని సంఘాలు కలిసికట్టుగా బీసీలను ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం చేస్తూ యువతను విద్యాభివృద్ధి వైపు మళ్ళించాలని, వారే రేపటి చైతన్యానికి నాంది కాగలరని ఈ సందర్భంగా తెలిపారు.
సూగూరు రామును అభినందించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, బిజెపి నాయకులు రవి, రిటైర్డ్ ఉద్యోగి నరసింహులు, రాజనగరం రామస్వామి, శివకుమార్, జయ రాములు, చందు యాదవ్, రాము, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

**కలెక్టరేట్ ఎదుట మత్స్యకారుల ధర్నా.. రూ.5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్**

**సిద్దిపేట, జూలై 20 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రాష్ట్ర బడ్జెట్‌లో మత్స్య రంగానికి రూ.5 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మత్స్యకారుల, మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా డీఎఫ్‌సీఎస్ డైరెక్టర్, టీఎంకేఎంకేఎస్ కన్వీనర్ తేలు ఇస్తారి మాట్లాడుతూ జిల్లాలోని జలవనరులకు అవసరమైన చేప, రొయ్య పిల్లలకు బదులుగా వాటి విలువను నేరుగా సొసైటీల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా నిధులను వెంటనే విడుదల చేసి మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, చెరువుల్లో ముళ్లపొదలు, రాళ్లు తొలగించి మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదంలో మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ప్రతి మత్స్య సహకార సంఘానికి కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేయాలని, మండల కేంద్రాల్లో మత్స్య మార్కెట్లు ఏర్పాటు చేయాలని, శనిగరం చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని



అభివృద్ధి చేయాలని కోరారు. మల్లన్నసాగర్ వద్ద సీడ్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయడం, 50 ఏళ్లు నిండిన మత్స్యకారులకు పెన్షన్ అందించడం, మత్స్యకారుల పిల్లలకు వసతి గృహాలతో కూడిన పాఠశాలలు ఏర్పాటు చేయడం వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ ఆలేటి యాదగిరి, సంఘం నాయకులు ప్రశాంత్, చింతల రమేష్, అరవింద్, నర్సింహులు, కొంతం రాజు, రుద్రారం స్వామి, పెద్దిరాజు, కనకయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి

**సర్పంచ్ అశ్విని సంగమేశ్వర్ పాటిల్**

**రాయికోడ్ :జులై 20(తెలంగాణ వాణి ప్రతినిధి)**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో సోమవారం నాడు స్థానిక సర్పంచ్ అశ్విని సంగమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటికి 6మొక్కల చొప్పున పంపిణీ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను పెంచాలని అన్నారు. మొక్కల పెంపకం వలన స్వచ్ఛమైన గాలి,వర్షాలు సమృద్ధిగా కురిసి బాగా పంటలు బాగా పండుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి



సుజాత, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ అంజి, సంగయ్య స్వామి, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన వర్షికకు ఘన సన్మానం

**వర్షిక నల్లంపల్లి గ్రామానికి గర్వకారణమన్న సర్పంచ్ రాధికా యేసయ్య**

**రాయికోడ్, జూలై 20 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామానికి చెందిన గువ్వల నర్సిములు--నాగలక్ష్మి దంపతుల కుమార్తె గువ్వల వర్షిక కూచిపూడి నృత్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి గ్రామానికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ రాధికా యేసయ్య అన్నారు. సంగారెడ్డిలో నక్షత్ర స్ఫూర్తి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గీతా యజ్ఞశ్రీ నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో 130 మంది విద్యార్థులు పాల్గొనగా, వర్షిక గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. ఈ సందర్భంగా గ్రామంలో సర్పంచ్ రాధికా యేసయ్య ఆధ్వర్యంలో వర్షికను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వర్షిక సాధించిన విజయం నల్లంపల్లి గ్రామానికే గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు



సాధించి రాష్ట్రానికి, దేశానికి, గ్రామానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ మైనారిటీ మోర్చా అధ్యక్షుడు మీనోజ్ బొట్టో, సీనియర్ నాయకులు వీరన్న, పి. అంజిరెడ్డి, కృష్ణ, శ్రీనివాస్, బి. అంజిరెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు పెంచాలి

**లేనిపక్షంలో వారానికి మూడు గుడ్లు ఇవ్వలేమన్న మధ్యాహ్న భోజన కార్మికులు**



**భువనగిరి, జూలై 20 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా నిధులు కేటాయించాలని, లేనిపక్షంలో విద్యార్థులకు వారానికి మూడు కోడిగుడ్లు అందించడం సాధ్యం కాదని మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం డిమాండ్ చేసింది. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకారెడ్డికి వినతిపత్రం అందజేసిన సంఘం అధ్యక్షురాలు ఊదరి వరలక్ష్మి మాట్లాడుతూ, ఎన్నికల హామీ మేరకు ఏజెన్సీ మహిళలకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలని కోరారు. అలాగే రెండు కూరలు వండుతున్నప్పటికీ ప్రభుత్వం ఒక కూరకే నిధులు ఇస్తోందని, పెరిగిన ధరలకు అనుగుణంగా అదనపు నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డికి ఘన నివాళులు

### 70వ జయంతి సందర్భంగా సేవలను స్మరించిన నాయకులు



**జమ్మికుంట, జూలై 20 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మాజీ మంత్రి, ప్రజానాయకుడు దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి 70వ జయంతి సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాసేవ, అభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన దామోదర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. "జోహార్ దామన్న.. మీ సేవలు మరువలేనివి" అంటూ నివాళులర్పించారు.

## ఎస్సీ బాలికల వసతి గృహం నిర్మించాలని కలెక్టర్‌కు వినతి



**భువనగిరి, జూలై 20 (తెలంగాణ వాణి)**
భువనగిరి పట్టణంలోని ఖాజీమహల్లో ఎస్సీ బాలికల వసతి గృహానికి నూతన భవనం నిర్మించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకటేష్ ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కృతికకు వినతిపత్రం సమర్పించారు. గతంలో ఉన్న వసతి గృహ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రస్తుతం బాలికలు అద్దె భవనంలో ఉంటున్నారని, ప్రభుత్వం ఇందుకు నెలకు రూ.50 వేల అద్దె చెల్లిస్తోందని తెలిపారు. పాత వసతి గృహ స్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొంటూ, అదే స్థలంలో వెంటనే నూతన భవనం నిర్మించాలని కోరారు.

## కేరళ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**విద్యార్థుల సర్టిఫికెట్లు వెంటనే ఇవ్వాలని ప్రజావాణిలో ఫిర్యాదు**

**జమ్మికుంట, జూలై 20 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



కేరళ స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు (టీసీలు)తో పాటు ఇతర విద్యా ధ్రువపత్రాలు జారీ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి కుమార్ మాదిగ ఆరోపించారు. సోమవారం జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ఫిర్యాదు చేస్తూ, స్కూల్‌ను వీడి ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో వారి చదువుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేరళ స్కూల్ యాజమాన్యంపై విచారణ జరిపించి, పెండింగ్‌లో ఉన్న సర్టిఫికెట్లను వెంటనే జారీ చేయించాలని అధికారులను కోరారు. దీనిపై అధికారులు విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పుల్లూరి కుమార్ మాదిగ తెలిపారు.

## మూడు రోజుల ఉపాధ్యాయుల అంతర్గత శిక్షణ ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, జూలై 20 (తెలంగాణ వాణి)**
: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మూడు రోజుల అంతర్గత శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి బండారి మధు మాట్లాడుతూ తెలుగు, ఇంగ్లీష్, గణితం అంశాలపై శిక్షణ అందిస్తామని తెలిపారు. తెలుగులో రెమిడియల్ టీచింగ్, పఠన నైపుణ్యాలు, ఇంగ్లీషులో కమ్యూనికేషన్, డీకోడింగ్, రైటింగ్, ప్రత్యేక అవసరాల పిల్లల బోధన, గణితంలో మౌళిక గణితం తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యాస ఫలితాలు మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు చిన్నయ్య, ఉపాధ్యాయులు, ఎంఆర్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

### కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించిన యూనియన్ నాయకులు




**నర్సంపేట, జూలై 20 (తెలంగాణ వాణి):**
సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ కార్మికుల యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం కలెక్టర్ శారదకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ, వరంగల్ జిల్లాలోని సివిల్ సప్లై గోదాముల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు ఆలస్యంగా చెల్లిస్తున్నారని ఆరోపించారు. జీతాల జాప్యం వల్ల కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రతి నెల 5వ తేదీలోపు కార్మికుల బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దేవనబోయిన రాంబాబు, జలగం బిక్షపతి, ముద్రబోయిన మహేందర్, కందిక చెన్నకేశవులు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ నాయకుల ఆధ్వర్యంలో ఆర్య వైశ్య సంఘం నాయకులకు ఘన సన్మానం

**జమ్మికుంట, జులై 20,(తెలంగాణ వాణి ప్రతినిధి) :**
ఇటీవల ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర కమిటీలో బాధ్యతలు చేపట్టిన నాయకులను, అలాగే నూతనంగా ఎన్నికైన జమ్మికుంట పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిని బహుజన సమాజ్ పార్టీ ( బి .ఎస్.పి ) నాయకులు సోమవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జమ్మికుంట పట్టణానికి చెందిన పవన్ మోటార్స్ షోరూమ్ అధినేత ఏ. రాజేంద్ర ప్రసాద్ ఆర్య వైశ్య సంఘం స్టేట్ పొలిటికల్ వింగ్ ఉపాధ్యక్షుడిగా, చందా రాజు రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా బీఎస్పీ నాయకులు వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన లెంకలపల్లి శరత్ కుమార్ ను కూడా ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిఎస్పి





హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా పాత్రికేయులుగా ఉంటూ ఈ ప్రాంత ప్రజా సమస్యలపై కలమెత్తి గొప్ప విలేకరులుగా సేవలందించారని అభివర్ణించారు. అదే విధంగా ఆర్యవైశ్య సంఘాలలో ఉన్న ప్రతి ఒక్కరికి నిస్వార్థంగా సేవ చేస్తూనే సమాజ సేవ చేసి ప్రజల మన్ననలను పొందాలని ఆ దిశగా అంకిత భావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పద్మ శ్రీనివాస్, బీఎస్పీ నాయకులు మారపల్లి మొగులయ్య, గరిగే చంద్రయ్య, మామిండ్ల మల్లయ్య, బీఎస్పీ సోషల్ మీడియా మీడియా హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ మంద జగన్ తదితరులు పాల్గొన్నారు.

## సప్తగిరి రైస్ మిల్లుపై విజిలెన్స్ ఆకస్మిక తనిఖీలు



**జమ్మికుంట, జూలై 20, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
రాష్ట్ర డీజీపీ డి.ఎస్. చౌహాన్ ఆదేశాల మేరకు సివిల్ సప్లైస్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం జమ్మికుంటలోని సప్తగిరి రైస్ మిల్లులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆర్వీఈఓ బస్వరెడ్డి, డీఎస్పీ సీతారెడ్డి, ఎమ్మార్వో దినేష్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనిల్ ప్రశాంత్, డీఈ విజయశేఖర్, ఏసీ సురేష్, ఎస్సై రాజేష్, ఏఎస్ఐ ప్రవళికతో పాటు విజిలెన్స్, సివిల్ సప్లైస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా మిల్లులో నిల్వ ఉంచిన ధాన్యం, బియ్యం నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, సంబంధిత రికార్డులు, ప్రభుత్వ నిబంధనల అమలు తీరును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. నిల్వల వివరాలను ధ్రువీకరిస్తూ నిబంధనలకు అనుగుణంగా మిల్లు నిర్వహణ జరుగుతోందా అనే అంశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి రైస్ మిల్లు యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అక్రమ నిల్వలు, నాణ్యత లోపాలు, రికార్డుల్లో వ్యత్యాసాలు లేదా ఇతర నిబంధనల ఉల్లంఘనలు గుర్తించినట్లయితే సంబంధిత వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ప్రభుత్వ నిబంధనల అమలును పటిష్ఠం చేయడంలో భాగంగా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు ఇతర రైస్ మిల్లుల్లో కూడా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## ఎన్నో సంవత్సరాలుగా బీజేపీ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకు చిన్న చూపు

**చిగురుమామిడి జులై 20 ( తెలంగాణ వాణి విలేఖరి )**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలము, రేకొండ గ్రామానికి చెందిన సంగెం అజయ్ గత పన్నెండు సంవత్సరాలనుండి బీజేపీ పార్టీ కార్యకలాపాలలో ఉత్సాహంగా పాల్గొని, ఇతర బిజెపి కార్యకర్తలకు ఉత్సాహాన్ని నింపుతూ , ప్రజల మధ్యలో చేదోడువాదోడుగా వుంటున్న ఆయనకు బిజెపి పార్టీలో పదవి దక్కకపోవడంతో, ఆవేదన వ్యక్తం చేశాడు. బిజెపి పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు ఇవ్వాలని, జిల్లా ,రాష్ట్ర నాయకులకు విజ్ఞప్తి చేశాడు.

## గాంధీనగర్‌లో పరిశుభ్రత, నీటి సంరక్షణపై ఇంటింటి అవగాహన

**ములుగు, జూలై 20 (తెలంగాణ వాణి):**
ములుగు జిల్లా గోవిందాపురం--గాంధీనగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో బాలవికాస్ ప్రతినిధులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఇంటింటికి వెళ్లి పరిశుభ్రత, నీటి సంరక్షణ, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, తాగునీటిని పొదుపుగా వినియోగించడం, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చూడాలని సూచించారు. అలాగే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని వివరించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిశుభ్రత పాటిస్తూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని సర్పంచ్



బానోత్ నిర్మల వెంకన్న పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లపు మహేష్, వార్డు మెంబర్లు మాలోత్ శంకర్, రామావత్ సంధ్యా బిక్షురాథోడ్, బాలవికాస ప్రతినిధులు వినయ్, శంకర్ , బాలవికాస కమిటీ సభ్యులు లిక్కి నరేష్, బెల్లి సురేష్, భూక్య రాజేందర్, రామావత్ బిక్షురాథోడ్ నూకల బిక్షం, పెద్దబోయిన వెంకన్న, బొల్ల రాజాలు, పుప్పాల కిరణ్ గ్రామస్థులు పాల్గొన్నారు

## ఎస్సీ సెల్ పదవీ స్వీకార కరపత్రాల ఆవిష్కరణ



**అశ్వరావుపేట, జూలై 20 (తెలంగాణ వాణి):**
ఈ నెల 26న కొత్తగూడెం క్లబ్‌లో జరగనున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల, జిల్లా ఎస్సీ సెల్ నూతన కార్యవర్గాల పదవీ స్వీకార మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం ఆవిష్కరించారు. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పదవీ స్వీకార మహోత్సవానికి రాష్ట్ర మంత్రులు, తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్, మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో అశ్వరావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బూసి పాండురంగ, జిల్లా జనరల్ సెక్రటరీ భారతి, సెక్రటరీ జగదీష్, కాంగ్రెస్ పార్టీ అశ్వరావుపేట మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, దిశకమిటీ సభ్యురాలు ఏసుమణి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తగరం రాజేష్, ధారారవి చేపల మడుగు రాములు, పాలకుర్తి రవి, తనగల తిరుపతిరావు, ఇనుపనూరి జమలయ్య, కొంద్రు చిన్న వెంకటేశ్వర్లు, సదాశివా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ గురుకులంలో దయనీయ పరిస్థితులు

- కనీస సౌకర్యాల్లేక విద్యార్థుల ఇబ్బందులు.. అధికారుల నిర్లక్ష్యంపై పేరెంట్స్ కమిటీ ఆగ్రహం
- విద్యార్థుల కోసం స్వంత ఖర్చుతో ఫ్యాన్లు అందజేసిన కమిటీ సభ్యులు

**ములుగు, జూలై 20 (తెలంగాణ వాణి):**
ఏటూరునాగారం మండలం మల్లంపల్లి వద్ద తాత్కాలికంగా కొనసాగుతున్న టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (౦+ూఔ=ూ) ఎస్సీ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేరెంట్స్ కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. పాఠశాల గదుల్లో ఫ్యాన్లు లేకపోవడంతో ఉక్కపోత, దోమల సమస్య తీవ్రంగా ఉండి విద్యార్థులు రాత్రివేళ నిద్రపట్టక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే హాస్టల్‌లో మరుగుదొడ్లు, స్నానాల గదులు సరిగా లేకపోవడం, గదులకు తలుపులు, కిటికీలు లేకపోవడం, విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతుండటంతో విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించిన పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు అర్షం రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు జాడి ఈశ్వర్ నేతకాని, సభ్యులు రాజేందర్, దుర్గం సమ్మయ్య, కోడెపాక రాజు,



సత్యనారాయణ తదితరులు స్వంత ఖర్చులతో సీలింగ్ ఫ్యాన్లు కొనుగోలు చేసి పాఠశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గురుకులంలో నెలకొన్న సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫ్యాన్లను అందించిన దాతలు, పేరెంట్స్ కమిటీ సభ్యులకు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### సంబంధిత అధికారులకు కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశం




**పెద్దపల్లి, జూలై 20 (తెలంగాణ వాణి):**
ప్రజావాణిలో అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా అత్యంత ప్రాధాన్యంతో సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములతో కలిసి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. గోదావరిఖనికి చెందిన ఎం. శ్రీలత ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ నర్సింగ్ ఉద్యోగం కల్పించాలని చేసిన వినతిని వారధి సొసైటీకి పంపిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు. జూలపల్లి మండలం కోనరావుపేటకు చెందిన గడ్డం పద్మ, కోట ఉషశ్రీ తమ వారసత్వ భూమి విషయంలో చేసిన ఫిర్యాదుపై తహసీల్దార్‌కు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన తంగళ్ల కుమారస్వామి గ్రామపంచాయతీ అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లుల విడుదల కోరగా, జిల్లా పంచాయతీ అధికారికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన బొడ్డుపల్లి శ్యామల ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని చేసిన వినతిపై హౌసింగ్ పీడీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మేధో వికాసానికి దోహదపడే ఆట "చెస్"

**రాయికల్: జూలై 20(తెలంగాణ వాణి):**
విద్యార్థులకు చదువుతో పాటు మేధో వికాసానికి దోహదపడే "చెస్" ఆట అలవర్చుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ చెస్ దినోత్సవం సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 5 చెస్ బోర్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ చెస్ ఆట విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, విశ్లేషణాత్మక ఆలోచన, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, క్లబ్ సభ్యులు మ్యాకల



రమేష్, మచ్చ శేఖర్, ప్రధానోపాధ్యాయులు రమేష్ నర్సయ్య, పుర్రె శ్రీనివాస్, రవీందర్, రాజారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### అధికారులకు అదనపు కలెక్టర్ సంపత్‌రావు ఆదేశం

**ములుగు, జూలై 20 (తెలంగాణ వాణి):**
ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యంతో త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. మొత్తం 82 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించినవి 22, ఇందిరమ్మ ఇళ్లకు 18, పెన్షన్లకు 17, ఇతర శాఖలకు సంబంధించినవి 25 ఉన్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన



ప్రతి ఫిర్యాదును సకాలంలో పరిశీలించి, అర్జీదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## మైనారిటీ జూనియర్ కళాశాల తరలింపుపై ప్రజావాణిలో ఫిర్యాదు

**నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అఖిలపక్షం, మైనారిటీ సంఘాల డిమాండ్**



**ఎల్లారెడ్డి, జూలై 20 (తెలంగాణ వాణి):**
ఎల్లారెడ్డిలో గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న మైనారిటీ వెల్ఫేర్ జూనియర్ కళాశాలను లింగంపేటకు తరలించడాన్ని వ్యతిరేకిస్తూ అఖిలపక్ష నాయకులు, రైతు సంఘాలు, ముస్లిం సంక్షేమ సంఘాల ప్రతినిధులు సోమవారం ప్రజావాణిలో ఆర్డీవో ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కళాశాల భవనం శిథిలావస్థలో ఉందనే కారణంతో తరలింపు నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ప్రస్తుతం ఉన్న భవనాన్ని మరో ఐదేళ్ల వరకు వినియోగించవచ్చని నిపుణులు సూచించారని తెలిపారు. కొత్త భవనం సిద్ధమయ్యే వరకు ఎల్లారెడ్డి పట్టణంలోని మదర్సా పాఠశాల భవనాన్ని తాత్కాలికంగా వినియోగించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, కళాశాలను లింగంపేటకు తరలించడం వెనుక స్వార్థ ప్రయోజనాలు ఉన్నాయని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కళాశాల తరలింపును అంగీకరించబోమని, నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే అఖిలపక్ష ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్, మదర్సా నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఎజాజ్ మసూద్, బీజేపీ రాష్ట్ర నాయకుడు మర్రి బాలకిషన్, ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు రజాక్, డీఎస్పీ నాయకుడు సాయిలు, మైనారిటీ నాయకులు ఇమ్రాన్, బర్కత్, యూనిస్, అమీర్, అజముల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల త్వరితగతిన పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**





**నిర్మల్, జూలై 20 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజావాణిలో అందిన దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి అర్జీలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన పలు దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి రస రస

- **రహదారి సమస్యతో ప్రయాణికులకు అంతరాయం**
- **ప్రణాళిక బద్ధంగా రహదారి నిర్మాణం....?**



**నాగిరెడ్డిపేట మండలం జూలై 20:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని రహదారి సమస్యతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి . ప్రణాళిక రహితంగా నిర్మాణాలు చేపట్టడంతో రహదారి సమస్యలకు రోజురోజుకు తీవ్రతరమవుతున్నాయి . మండల కేంద్రంలో మూడు కూడల్లులతో కూడిన రహదారి నిర్మాణానికి ఒక వైపున నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికీ రెండువైపులా వాహనాలు ప్రయాణించేలా చర్యలు తీసుకొని , బ్రిడ్జ్ వద్ద నిర్మాణాన్ని చేపడితే రహదారికి ఎలాంటి రవాణా సమస్య రాకపోయేదేమున్నట్టు స్థానికులు వాపోతున్నారు . ఇప్పటికైనా శరవేగముగా నిర్మాణ పనులు కొనసాగించి , పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు . సోమవారం రోజున ఒకే రహదారి వెంబట రెండు వైపులా వాహనాలు వెళ్లడానికి ప్రయత్నించగా వాహనాల మధ్య రహదారి సమస్య ఎక్కువ అవ్వడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను గురి చేశాయి . ప్రయాణికులు కాంట్రాక్టర్ ప్రణాళికబద్ధంగా పనులను, సమయాన్ని వృధా చేస్తూ నిర్మాణ పనులు చేపడుతున్నారని ప్రయాణికులు కాంట్రాక్టర్ పై విరుచుకుపడుతున్నారు .

## ఏన్కూర్ పోలీస్ స్టేషన్‌లో భార్యపై భర్త కత్తితో దాడి

, ఏన్కూర్ : ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలంలో సోమవారం భార్యపై భర్త కత్తితో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. గాయపడిన మహిళను ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. ఎస్సై సంధ్య తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎర్రబోడు తండాకు చెందిన రాంబాబు, రజిని దంపతుల మధ్య గత ఏడాది కాలంగా కుటుంబ కలహాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రజిని ఏన్కూర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖకు స్వయం సహాయక సంఘాల లావాదేవీలకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు వెళ్లింది. రజిని బ్యాంకుకు వచ్చిన విషయం తెలుసుకున్న రాంబాబు అక్కడికి చేరుకుని ఆమెతో వాగ్వాదానికి దిగడంతో బ్యాంకు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బ్లూ కోట్ కానిస్టేబుల్ సంఘటన స్థలానికి చేరుకోగా, రాంబాబు అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు.

# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి

**ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి**





**నిజామాబాద్, జూలై 20 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ˇమావేశంలో జలాశయాల నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి లభ్యత, విద్యుత్ సరఫరా, ప్రత్యామ్నాయ పంటల సాగు, శాఖల కార్యాచరణ ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, తక్కువ నీటితో సాగయ్యే కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి పంటలను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. రైతులకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించి, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ యోగితారాణా, నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తదితరులు శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళికలను వివరించారు. ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## ఆర్టీఏ కార్యాలయంలో ఏజెంట్‌పై వాహనదారుడి ఆగ్రహం

**రిజిస్ట్రేషన్ పని చేయకుండా రూ.8 వేలు తీసుకున్నాడంటూ దేహశుద్ధి**

**తిమ్మాపూర్, జూలై 20 (తెలంగాణ వాణి):**
తిమ్మాపూర్ ఆర్టీఏ కార్యాలయం వద్ద సోమవారం ఓ ఏజెంట్‌పై వాహనదారుడు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. వాహనం రిజిస్ట్రేషన్ బదిలీ (ట్రాన్స్‌ఫర్) కోసం తొమ్మిది నెలల క్రితం రూ.8 వేలు తీసుకుని పని పూర్తి చేయకుండా పదేపదే కార్యాలయం చుట్టూ తిప్పించాడని ఆరోపిస్తూ బాధితుడు ఏజెంట్‌ను నిలదీశాడు.ఈ సందర్భంగా ఇద్దరి మధ్య వాగ్వాదం





చోటుచేసుకోగా, ఆగ్రహానికి గురైన వాహనదారుడు ఏజెంట్‌పై చేయి చేసుకున్నాడు. ఘటనతో అక్కడ ఉన్నవారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.సమాచారం అందుకున్న తిమ్మాపూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చి, ఇరువర్గాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన అనంతరం ఆర్టీఏ కార్యాలయాల వద్ద ఏజెంట్లు, బ్రోకర్ల వ్యవహారాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎంఈఓ నాగేశ్వర్ నాయక్**

**పటాన్ చెరు, జూలై 20, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
ఉపాధ్యాయులు తమ తమ వృత్తి పరంగా ప్రభుత్వం అందించే శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ అన్నారు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు మండల స్థాయిలో జరిగే వృత్యంతర ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ వృత్తి లో భాగంగా నిర్వహించే ఈ కార్య క్రమాలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. పటాన్ చెరు బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఈ కార్య క్రమంలో హెడ్ మాస్టర్ కృష్ణ మోహన్ రావ్, ఆర్ పీ లు జ్యోతి, దేవదాస్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటి విడత గా పాఠశాలలోని 50%



ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఎఫ్ఎల్ఎన్ రెమిడీయేషన్ ప్రోగ్రాం ని లక్ష్యంగా కార్యక్రమం కొనసాగుతుందని ఎంఈఓ స్పష్టం చేశారు

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**జిల్లా కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నేతల వినతి**

**పెద్దపల్లి, జూలై 20(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మల్లవర్జల వంశీ విద్యానంద్, జిల్లా కార్యదర్శి నారాయణదాసు అశోక్ , తదితరులు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం వినతిపత్రం అందజేశారు. జిల్లాలో వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో సుమారు 600 మందికి పైగా జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న తమ పిల్లలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్నారని పేర్కొన్నారు. గత కొంతకాలంగా జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థలు జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ కల్పిస్తున్నాయని, జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కూడా ఈ విషయంలో సహకారం అందిస్తున్నారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న



జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని విద్యా సంస్థలతో సమన్వయం చేసి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు పాలకుర్తి విజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టీకే శ్రీనివాస్, జిల్లా కమిటీ నాయకులు ముత్యాల నరసయ్య, జక్కుల సత్యనారాయణ, ఎండి జబ్బర్ ఖాన్, బాలసాని రాజయ్య, మంథని రమేష్, వీరమల్ల విద్యాసాగర్ రావు,ఆకుల రమేష్, తాటిపెల్లి శ్రీనివాస్, తిరుమల సురేష్, రంజిత్, జైపాల్, ఇబ్రహీం, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## హెల్ప్ డిస్క్ ద్వారా ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ

**మెదక్ జిల్లా జూలై 20 :(తెలంగాణ వాణి ప్రతినిధి)**
వివిధ సమస్యలపై ప్రజల నుండి 85 దరఖాస్తుల స్వీకరణ మెదక్ కలెక్టరేట్లో హెల్ప్ డెస్క్ ద్వారా వివిధ సమస్యలపై ప్రజల నుండి ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ. సోమవారం ఉమ్మడి జిల్లా ఎల్ – నినో ప్రభావం మంత్రివర్యుల సమావేశానికి జిల్లా కలెక్టర్ ఇతర శాఖల అధికారులు సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లిన సందర్భంగా అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల హెల్ప్ దేస్ ద్వారా ప్రజావాణి నిర్వహించి ప్రజలు వద్ద నుండి 85 స్వీకరించి దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు పంపించడం జరుగుతుందని సమస్యలు పరిష్కార దిశగా. కృషి చేస్తున్నట్లు



హెల్ప్ డెస్క్ సిబ్బంది తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**ఆర్డీవో దివాకర్ రెడ్డి**

**కోరుట్ల రూరల్, జూలై 20 (తెలంగాణ వాణి):**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులు, వినతులను త్వరితగతిన పరిష్కరించాలని కోరుట్ల ఆర్డీవో దివాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం కోరుట్ల రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను డివిజన్ స్థాయి అధికారులతో కలిసి ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు బాధ్యతగా పరిశీలించి, సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో




పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీఈ ఎం. సత్యనారాయణ, డీఎల్పీవో ధనలక్ష్మి, హౌసింగ్ ఏఈ మాధురి శ్రీ, కోరుట్ల తహసీల్దార్ కృష్ణ చైతన్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు

**కలెక్టర్ చిత్రమిశ్రా**



**కరీంనగర్, జులై 20 (తెలంగాణ వాణి)**
ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్ర మిశ్రా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 313 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 100 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 30 రోజులకు పైబడి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కోర్టు కేసులు, సీఎం ఆఫీస్, ట్విట్టర్లో వచ్చిన ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను లాగిన్ లో అప్డేట్ చేయాలని అధికారులకు సూచించారు.

## యోగ మాస్టర్ ఉప్పు రవీందర్‌కు నేషనల్ ఎడ్యుకేటర్ ఐకాన్ అవార్డు




**నిర్మల్ - భైంసా: జూన్ 20 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా మండలం ఈలేగాం గ్రామానికి చెందిన యోగ మాస్టర్ ఉప్పు రవీందర్‌కు ప్రతిష్ఠాత్మక నేషనల్ ఎడ్యుకేటర్ ఐకాన్ అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు డాక్టర్ పృథ్వీరాజ్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. యోగ రంగంలో విశేష నైపుణ్యం, సేవలను గుర్తించి శారద ఎడ్యుకేషన్ సొసైటీ ఈ అవార్డును ప్రదానం చేసింది. ఈ సందర్భంగా అవార్డు అందుకోవడం తనకు ఎంతో గౌరవంగా అదృష్టంగా భావిస్తున్నానని ఉప్పు రవీందర్ తెలిపారు. కార్యక్రమంలో విద్యా, సాంస్కృతిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## స్మార్ట్ విజన్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రారంభం

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న మోహన్‌రావు పటేల్**




**నిర్మల్--భైంసా, జూలై 20 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నిర్మల్ జిల్లా భైంసా--నిజామాబాద్ ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ విజన్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలను సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పటేల్ ప్రారంభించారు. కళాశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు హాజరైన ఆయన రిబ్బన్ కట్ చేసి కళాశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హోటల్ మేనేజ్‌మెంట్ వంటి ఉపాధి ఆధారిత విద్యా సంస్థలు యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి, యువత ఉజ్వల భవిష్యత్తుకు ఈ కళాశాల దోహదపడాలని ఆకాంక్షిస్తూ యాజమాన్యం, అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుభాష్ జాదవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## షార్ట్‌సర్క్యూట్‌తో కిరాణా దుకాణం దగ్ధం

**రూ.1.80 లక్షల ఆస్తి నష్టం**



**కోరుట్ల రూరల్, జూలై 20 (తెలంగాణ వాణి):**
కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో సోమవారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా కిరాణా దుకాణంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన నక్క లక్ష్మి నిర్వహిస్తున్న కిరాణా దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్థానికులు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకువచ్చినా, అప్పటికే దుకాణంలోని నిత్యావసర వస్తువులు, ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.1.80 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితురాలు నక్క లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆగస్టు 19న పటాన్ చెరు యాదవ సంఘం ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్ చెరు, జూలై 20, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గోకుల్‌నగర్‌లో నాలుగు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన యాదవ సంఘం కళ్యాణ మండపాన్ని ఆగస్టు 19న ప్రారంభించ బోతున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం మాజీ ప్రజా ప్రతినిధులు, యాదవ సంఘం ప్రతినిధులు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఫంక్షన్ హాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఫంక్షన్ హాళ్లు నిర్మించాలన్న లక్ష్యంతో నియోజకవర్గం వ్యాప్తంగా కళ్యాణ మండపాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పటాన్ చెరు పట్టణంలోని యాదవుల కోసం ఆధునిక హంగులతో, పూర్తి సౌకర్యాలతో కళ్యాణ మండపాన్ని నిర్మించినట్లు తెలిపారు. అందరి అభిప్రాయాలకు అనుగుణంగా ఆగస్టు 19న కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిఈ కృష్ణవేణి, యాదవ సంఘం అధ్యక్షులు దేవయ్య యాదవ్, వైస్ ప్రెసిడెంట్ మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా శ్రీ జగన్నాథ శోభా రథయాత్ర

**రఘునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహణ**



**హైదరాబాద్/శేరిలింగంపల్లి, జూలై 20 (తెలంగాణ వాణి విలేకరి):**
కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలో శ్రీ జగన్నాథ శోభా రథయాత్ర సోమవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. బంజారాహిల్స్ ఇస్కాన్ టెంపుల్ హరే కృష్ణ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక వేడుకకు తెలంగాణ యాదవ కురుమ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ పర్యవేక్షణ వహించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొని శ్రీ జగన్నాథ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరినామ సంకీర్తనలు, భక్తుల జయజయధ్వానాల మధ్య జగన్నాథుడి రథం ఊరేగగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

**మెదక్, జూలై 20 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మెదక్ జిల్లా హవేళి ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 17 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు లిచాకలి ప్రవీణ్ (21)లికు జిల్లా పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించింది.బాధితురాలు గర్భం దాల్చడంతో విషయం వెలుగులోకి రాగా, పోలీసులు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు అనంతరం చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో అభియోగాలు రుజువుకావడంతో కోర్టు శిక్ష విధించింది. ఈ కేసులో శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



అభినందించారు. బాలికలు, మహిళలపై లైంగిక నేరాలకు పాల్పడేవారిపై చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని, ఇలాంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు లేదా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

## గిన్నీస్ వరల్డ్ రికార్డు సాధించిన చిన్నారులకు ఎమ్మెల్యే జీఎంఆర్ అభినందనలు

**పటాన్‌చెరు, జూలై 20 (తెలంగాణ వాణి రిపోర్టర్):**
కరాటే పోటీల్లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన బీరంగూడకు చెందిన క్రేజీ క్రూ కరాటే అకాడమీ విద్యార్థులను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) సోమవారం అభినందించారు. ఇటీవల గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కరాటే పోటీల్లో అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబర్చి గిన్నీస్ వరల్డ్ రికార్డు సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిన్నారులను సన్మానించి అభినందనలు తెలిపారు. విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సూచించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి,



మల్లేష్, శివారెడ్డి, వెంకటేష్, మేరాజ్ ఖాన్, రామచందర్, రామకృష్ణ, అకాడమీ నిర్వాహకులు సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ రక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం

**బజరంగ్ దళ్ సేవా సప్తాహ్‌లో భాగంగా వృక్షార్పణ కార్యక్రమం**

**రాయికల్, జూలై 20 (తెలంగాణ వాణి):**
విశ్వ హిందూ పరిషత్--బజరంగ్ దళ్ రాయికల్ ప్రఖండ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "బజరంగ్ దళ్ సేవా సప్తాహ్" కార్యక్రమంలో భాగంగా సోమవారం కొత్తపేట, మూటపెల్లి, శివాజీనగర్ (ఒడ్డెర కాలనీ) గ్రామాల్లోని ఆలయ ప్రాంగణాల్లో వృక్షార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.కొత్తపేటలోని శ్రీ రాజరాజేశ్వర నాగాలయం, మూటపెల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, శివాజీనగర్ శివాలయ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, ధర్మ పరిరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యతేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట



సర్పంచ్ మీనుగు రాజగంగు అంజయ్య, మూటపెల్లి సర్పంచ్ సంగెం కీర్తన రమేష్, ఉపసర్పంచ్ బోడ రాజ్‌కుమార్, శివాజీనగర్ సర్పంచ్ బోదాస్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ బోదాస్ రాజేష్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అమీర్, వార్డు సభ్యులు, బజరంగ్ దళ్ కార్యకర్తలు వినయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా ఎస్ఐఆర్ 100 శాతం పూర్తి చేయడమే లక్ష్యం: అంజయ్య

**రాయికోడ్, జూలై 20 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కేదార్‌నాథ్ పాటిల్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ, గడువు ముగిసేలోపు మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయడమే లక్ష్యమని తెలిపారు. ఓటర్లకు అవగాహన కల్పించి, ప్రక్రియను వేగవంతం చేయాలని పార్టీ సూపర్వైజర్లకు సూచించారు.ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, సూపర్వైజర్లు, బీఎల్ఏలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మాలపల్లి లో వాతావరణ అనుకూల వ్యవసాయం పై రైతులకు అవగాహన

**హుస్నాబాద్ రూరల్ జూలై 20(తెలంగాణ వాణి )**
హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామంలో వరాహ క్లైమేట్ ఎగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు వాతావరణ అనుకూల వ్యవసాయం, స్థిరమైన సాగు పద్ధతులు, కార్బన్ క్రెడిట్ అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వెన్న స్వర్ణలత, కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు వెన్న రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెన్న స్వర్ణలత రాజు మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావంతో వ్యవసాయ రంగం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, అలాంటి పరిస్థితుల్లో రైతులు ఆధునిక, పర్యావరణ హిత సాగు విధానాలను అవలంబించడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు నీటి వినియోగాన్ని తగ్గించి, సాగు ఖర్చులను నియంత్రించవచ్చని అన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, భవిష్యత్తులో అందుబాటులోకి వచ్చే అవకాశాలపై అవగాహన కల్పించి ఆదాయ వృద్ధికి దోహదపడతాయని తెలిపారు,ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులు పాటించడం వల్ల నేల సారం మెరుగుపడటంతో పాటు రసాయన ఎరువుల వినియోగాన్ని క్రమంగా తగ్గించే అవకాశం ఉంటుందని వివరించారు. పంట అవశేషాల నిర్వహణ, సేంద్రియ పదార్థాల వినియోగం, నీటి సంరక్షణ, చెట్ల పెంపకం వంటి



పర్యావరణహిత విధానాలను అనుసరించడం ద్వారా రైతులు స్థిరమైన వ్యవసాయం వైపు అడుగులు వేయవచ్చని తెలిపారు. అలాగే కార్బన్ క్రెడిట్‌కు సంబంధించిన ప్రాథమిక అవగాహన, అర్హత ప్రమాణాలు, నమోదు ప్రక్రియ, భవిష్యత్తులో అందుబాటులోకి వచ్చే అవకాశాలపై రైతులకు వివరించారు. రైతులు ఏ ప్రాజెక్టు లేదా ఒప్పందంలో చేరే ముందు నిబంధనలు పూర్తిగా చదివి, అవగాహనతో నిర్ణయం తీసుకోవాలని సూచించారు, కార్యక్రమంలో వరాహ క్లైమేట్ ఎగ్ ప్రైవేట్ లిమిటెడ్ రాష్ట్ర ఇన్‌చార్జి పల్లె వెంకటేష్ గౌడ్, దేవాన్, హుస్నాబాద్ ఫీల్డ్ కోఆర్డినేటర్ చిట్యాల ఇసాక్, వరాహ క్లైమేట్ ఎగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఢిల్లీ మేనేజర్ దేవాన్ష్, వార్డు సభ్యులు సొల్లు రజినీకాంత్, బత్తుల వీరస్వామి, బత్తుల కవితతో పాటు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకుని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## బీఎల్ఓ సుజాత పనితీరు ప్రశంసనీయం

**సూర్యాపేట, జూలై 20 (తెలంగాణ వాణి జిల్లా బ్యూరో):**
సూర్యాపేట పట్టణంలోని 7వ వార్డు పోలింగ్ స్టేషన్ నెం.82 బీఎల్ఓ తంతెనపల్లి సుజాత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఎన్యుమరేషన్ ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేశారు.ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించడం, అవసరమైన పత్రాలను పరిశీలించడం, ప్రతి ఇంటికి స్టిక్కర్లు అతికించడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించిన ఆమెను తహసీల్దార్ సాయి గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ లాలు నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, బీఎల్ఓలు అనిత,



ఉషారాణి, రమ్య, బీఎల్ఏలు దైద కృష్ణ, వీర్లాల వేణు తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలం యాత్రలో ఘోర ప్రమాదం

### ఒకరు మృతి ఐదుగురికి తీవ్ర గాయాలు

**వనపర్తి : జూలై 20, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి జిల్లా మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ మిత్రులతో కలిసి అరుణాచలం యాత్రకు వెళ్లిన సందర్భంగా ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. అరుణాచలం సమీపంలోని తిరుచి వైపు తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందినట్లు, మరో ఐదుగురికి తీవ్ర గాయాలైనట్లు ప్రాథమిక సమాచారం అందింది. గాయపడిన వారిని సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణాలు, క్షతగాత్రుల పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.





## బొందుగుల చేనేత సంఘ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**రాజపేట, జూలై 20 (తెలంగాణ వాణి):**
రాజపేట మండలం బొందుగుల గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర సిల్క్ చేనేత పరస్పర సహాయ సహకార సంఘం నూతన పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేసింది.సంఘ అధ్యక్షుడిగా పుట్ట వీరయ్య, ఉపాధ్యక్షుడిగా మదూరి జ్ఞానవర్ధన్, కార్యదర్శిగా కుందేన దత్తాద్రితో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళి హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు పుట్ట వీరయ్య మాట్లాడుతూ, చేనేత సంఘ బలోపేతంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన కార్మికులకు అందేలా కృషి చేస్తానని తెలిపారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్



**హైదరాబాద్/శేరిలింగంపల్లి, జూలై 20 (తెలంగాణ వాణి):**
కొండాపూర్ డివిజన్ పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఓటరు ఎన్యుమరేషన్ పనులను మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి వివరాల సేకరణ, ఫారాల పంపిణీ తీరును సమీక్షించిన ఆయన, గడువులోగా 100 శాతం ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని సూచించారు. సేకరించిన వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ప్రతి అర్హత కలిగిన ఓటరు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో పాల్గొని ఓటరు జాబితా నవీకరణకు సహకరించాలని హమీద్ పటేల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మాజీ వైస్ ఎంపీపీ వెంకట్ గౌడ్ మృతి

**నాగిరెడ్డిపేట, జూలై 20 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలం గోపాల్పేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, మాజీ వైస్ ఎంపీపీ వెంకట్ గౌడ్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తెల్లవారుజామున కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకట్ గౌడ్



మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రజలతో సన్నిహితంగా ఉంటూ సేవలందించిన ఆయన మృతి పట్ల స్థానికులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

## యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ





**డిండి, జూలై 20 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డిండి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోట్‌బుక్స్, స్టేషనరీ, డిక్షనరీలతో కూడిన విద్యా కిట్లను పంపిణీ చేశారు. తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ మేనేజర్ అరవింద్ సహకారంతో రూ.1,500 విలువైన కిట్లను 150 మంది విద్యార్థులకు అందజేశారు. అలాగే 8వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్షా మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పగిడిపాటి నరసింహ, ప్రధానోపాధ్యాయురాలు ఎన్. గీతాంజలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సంస్థ అందించిన సహాయానికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.



## రచయిత్రికి విశిష్ట రచయిత్రి పురస్కారం

**భీమదేవరపల్లి, జులై 20 (తెలంగాణ వాణి)**
హనుమ కొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు సాహిత్య పీఠము వారు నిర్వహించిన కథా రచన బహుమతుల ప్రధానోత్స వంలో కరీంనగర్ కు చెందిన నామని సుజనా దేవి రచ యిత్రికి విశిష్ట రచయిత్రిగా పురస్కారాన్ని ప్రొఫెసర్ ఆచార్య కోదండరాం,కవి రచయిత గాయకుడు అయిన గొడిశాల జయరా జ్,ముఖ్యమంత్రి ఓఎస్ డి మరియు ముల్కనూరు సాహిత్య పీఠ వ్యవస్థాప కులు అయినా వేముల శ్రీనివాసులు కలిపి అంద జేశారు.విశాఖ సంస్కృతి మాస పత్రిక వారు బత్తి నాగేశ్వరరావు స్మారక జాతీయ స్థాయికవితల పోటీ విద్యార్థులు నైతిక విలువలు అనే అంశంపై నిర్వహించారు.నిన్న విడు దల చేసిన ఈ ఫలితాలలో కరీంనగర్ కి చెందిన రచ యిత్రి నామని సుజనా దేవి గారి కవిత మట్టి సిరాచిత్రం కు బహుమతి లభించింది. ఈ బహుమతిని విశాఖ పట్నంలో ఆగస్టు 8వ తేదీన,విశాఖ సంస్కృతి 14వ వార్షికోత్సవ సభలో రచయిత్రి స్వీకరించను న్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో రాజకీయాలకు తావుండొద్దు

**జిల్లా కలెక్టర్ చిత్తమిశ్రాకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వినతి**



**?కరీంనగర్, జులై 20 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో పారదర్శకత పాటించాలని,అర్హులైన పేదలకు మాత్రమే ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవా లని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.ఈ మేర కు సోమవారం ఆయన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ చిత్తమిశ్రా ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, గృహ నిర్మాణ పథకం అనేది నిరుపేదల సొంతింటి కలను నిజం చేసే కీలకమైన కార్య క్రమమని,దీనిని ఎంతో బాధ్యతాయుతంగా అమ లు చేయాల్సిన అవసరం ఉందన్నారు.కేటాయింపు ప్రక్రియలో ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లోను కాకుండా,పూర్తిగా నిబంధ నల ప్రకారం అర్హులైన వారికే ఇండ్లు దక్కేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు.దాంతో పాటు గతంలో ఆరెపల్లి గ్రామంలో చేపట్టిన రోడ్డు నిర్మాణంలో అప్పుడు ఇండ్లు కోల్పోయినవారికి అప్పటి కలెక్టర్ వారికీ డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీ మేరకు వారికీ తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను కేటా యించి వారికీ తగిన న్యా యం చేయాలన్నారు.ముఖ్యంగా క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన జరిపి, నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. ఇండ్ల కేటాయింపులో ఎలాంటి వివక్ష ఉండకూడద ని,రాజకీయ పార్టీలకు అతీతంగా పేదరికాన్ని మాత్రమే ప్రాతిపదికగా తీసుకుని జాబితాను రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు.ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితా ను పారదర్శకంగా వెల్లడించ డం ద్వారా ప్రజల్లో నమ్మకం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కరీంనగర్ నియోజక వర్గానికి చెందిన పలువురు బిఆర్ఎస్ కార్పొరేటర్లు,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనర్ బాలికలపై అత్యాచారాలకు పాల్పడే దుర్మార్గులకు కఠిన శిక్షలు విధించాలి

**మహిళా సంఘం జాతీయ నాయకురాలు హాని రాజా**



**కొత్తగూడెం, జూలై 20 (తెలంగాణ వాణి)**
మైనర్ బాలికలపై అత్యాచారాలకు పాల్పడే దుర్మార్గులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, వేగవంతమైన విచారణ ద్వారా కఠిన శిక్షలు అమలు చేయాలని మహిళా సంఘం జాతీయ నాయకురాలు హాని రాజా డిమాండ్ చేశారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహించిన తెలంగాణ మూడవ గిరిజన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు మహిళా సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హాని రాజా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా మైనర్ బాలికలపై అత్యాచారాలు, లైంగిక దాడులు పెరుగుతున్నాయన్నారు. యువతను గంజాయి, మాదకద్రవ్యాలు, బెల్ట్ షాపుల మద్యం వంటి వ్యసనాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని, వాటి ప్రభావంతో మానవత్వం కోల్పోయి అమానుష నేరాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనల్లో నిందితులపై సమగ్ర విచారణ జరిపి, పోక్సో చట్టం కింద కఠిన కేసులు నమోదు చేసి, వేగవంతమైన న్యాయ ప్రక్రియ ద్వారా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. బాధితులకు ఆలస్యం లేకుండా న్యాయం అందించాలని, ఆడబిడ్డల భద్రత ప్రతి కుటుంబం, సమాజం, ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి, అంగన్‌వాడీ రాష్ట్ర కార్యదర్శి సీతా మహాలక్ష్మి, కుమారి, వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మజ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కరిష రత్నకుమారి, సహాయ కార్యదర్శి మామిడాల ధనలక్ష్మి, టౌన్ సెక్రటరీ షేక్ షాహిన్, టౌన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.డి. కైసర్, జిల్లా నాయకురాళ్లు షమీమ్, నాగమణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మొరం రవాణాపై పోలీసుల దాడి

**టిప్పర్ లారీ స్వాధీనం.. ఇద్దరిపై కేసు నమోదు**

**హసన్‌పర్తి, జూలై 20 (తెలంగాణ వాణి):**
హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మొరం (గ్రావెల్) రవాణా చేస్తున్న టిప్పర్ లారీని పోలీసులు స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశారు.పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ ఆర్. మల్లికార్జున్ సిబ్బందితో కలిసి హసన్‌పర్తి బస్టాండ్ ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్-03-యూసీ-9461 నంబర్ గల టిప్పర్ లారీని తనిఖీ చేయగా, గట్ల నర్సింగాపూర్ గ్రామం నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తవ్విన మొరంను తరలిస్తున్నట్లు గుర్తించారు.విచారణలో లారీ యజమాని పల్లాపు రాజు ఆదేశాల మేరకు డ్రైవర్ కొగిల్ల తిరుపతి మొరంను రవాణా చేస్తున్నట్లు తేలింది. దీంతో టిప్పర్ లారీని స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు.

# ఎఐటియుసి పోరాట ఫలితం.. రామవరం సింగరేణి డిస్పెన్సరీ పునఃప్రారంభం

**డైరెక్టర్ (పీపీ), ఏరియా జీఎం, సీఎంఓ చేతుల మీదుగా ప్రారంభం**



**కొత్తగూడెం సింగరేణి, జూలై 20 (తెలంగాణ వాణి):**
గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) చేపట్టిన నిరంతర పోరాటం ఫలితంగా రామవరం సింగరేణి డిస్పెన్సరీని యాజమాన్యం సోమవారం పునఃప్రారంభించింది. డైరెక్టర్ (పర్సనల్ అండ్ పీఏఏ) కే. వెంకటేశ్వర్లు, ఏరియా జనరల్ మేనేజర్, ప్రధాన ఆసుపత్రి ముఖ్య వైద్యాధికారి (సీఎంఓ) డాక్టర్ కిరణ్ రాజ్ సమక్షంలో డిస్పెన్సరీ సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ మాట్లాడుతూ, రామవరం డిస్పెన్సరీని యథావిధిగా కొనసాగించడంతో పాటు పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించాలని కోరుతూ ఈ ఏడాది మే 31న సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్, ఏరియా జీఎం షాలెం రాజుకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఎఐటియుసి చేపట్టిన నిరంతర కృషి, యాజమాన్యంపై తీసుకొచ్చిన ఒత్తిడి ఫలితంగానే డిస్పెన్సరీ పునఃప్రారంభమైందని పేర్కొన్నారు.ప్రస్తుతం తాత్కాలికంగా ఒక నర్సు, ఒక వార్డ్‌బాయ్‌ను నియమించి, బీపీ, షుగర్ పరీక్షలతో పాటు సాధారణ మందులు అందుబాటులో ఉంచి వైద్య సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. రామవరం ప్రాంతంలోని వందలాది మంది సింగరేణి కార్మికులు, మాజీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, కాంట్రాక్టు కార్మికులకు ఈ డిస్పెన్సరీ ఎంతో అవసరమని అన్నారు.అయితే డిస్పెన్సరీ ప్రారంభించడం మాత్రమే సరిపోదని, వెంటనే శాశ్వత వైద్యుడిని నియమించి, అవసరమైన వైద్య సిబ్బందిని పూర్తిస్థాయిలో భర్తీ చేయడంతో పాటు తగిన మందుల నిల్వలు ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు.దీనిపై స్పందించిన డైరెక్టర్ (పీపీ) కే. వెంకటేశ్వర్లు, త్వరలోనే వైద్యుడితో పాటు అవసరమైన సిబ్బందిని నియమించి డిస్పెన్సరీని పూర్తిస్థాయిలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.డిస్పెన్సరీ నిర్వహణ కోసం ప్రత్యామ్నాయ భవనం ఏర్పాటు చేసి పునఃప్రారంభానికి సహకరించిన ఏరియా జనరల్ మేనేజర్, ప్రధాన ఆసుపత్రి సీఎంఓలకు ఎఐటియుసి నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఉపాధ్యక్షుడు కత్తెర్ల రాములు, నాయకులు హుమాయూన్, మండల రాజేశ్వరరావు, మల్లికార్జున్, అప్పారావు, సీపీఐ నాయకులు కంచర్ల జములయ్య, కార్పొరేటర్ శంకర్, సింగరేణి అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి

**ఏఐఎస్ఎఫ్ డిమాండ్.. నూతన కళాశాల కమిటీ ఎన్నిక**

**కొత్తగూడెం, జూలై 20 (తెలంగాణ వాణి)**
: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీ అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు.కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 23 మంది సభ్యులతో ఏఐఎస్ఎఫ్ నూతన కళాశాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కళాశాల అధ్యక్షుడిగా షేక్ ఇస్మాయిల్, కార్యదర్శిగా బి. నిఖిల్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ ఎల్లప్పుడూ పోరాడుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు గుగులోత్ వంశీ, మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్, నాయకులు దినేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి



నల్లగొండ క్రైం: ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో తాగునీరు, విద్యుత్, వ్యవసాయ రంగాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం, అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్‌లో "ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే సంసిద్ధత -- ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం" అంశంపై నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో అధికారులు ముందస్తు కార్యాచరణతో ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని, ఇప్పటికే సాగులో ఉన్న పంటలను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూగర్భ జలాలు, వ్యవసాయం, ఉద్యానవనం తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని, సాగునీటి కోసం కొత్త బోర్లు వేయడాన్ని నియంత్రించి తాగునీటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని, దేశంలో ఈసారి "సూపర్ ఎల్‌నినో" పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున రైతులు వరి సాగుకు దూరంగా ఉండేలా విస్తృత ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. బోర్లు వేసినా చివరి వరకు నీరు అందక రైతులు నష్టపోయే పరిస్థితులు తలెత్తే అవకాశముందని, అందువల్ల తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీరు ప్రధానంగా తాగునీటి అవసరాలకే సరిపోతుందని, వర్షాలు లేకపోతే వచ్చే ఏడాది జూలై వరకు తాగునీటి సమస్యలు ఏర్పడే అవకాశముందని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గంలో తాగునీటి సరఫరాకు లింకేజీ ఏర్పాటు చేస్తామని, ఎస్ఎల్‌బీసీ, డిండి తదితర ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ఈ ప్రభుత్వ హయాంలో పూర్తి చేస్తామని చెప్పారు. దేవాదుల ఫేజ్-6 ద్వారా తుంగతుర్తి నియోజకవర్గానికి గోదావరి జలాలను అందిస్తామని వెల్లడించారు. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను ప్రదర్శిస్తూ ప్రస్తుత నీటి పరిస్థితులను ప్రజాప్రతినిధులు, అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com